560) శంకరాభరణం

ప॥ పెనగే వూరకే ప్రియపడి నాతో । ననుపు నటించక నయమౌనా ॥

చ॥ చిత్తము లోపలి సిలుగులు వాయక । బత్తులు సేయగ బనిగలదా ।
వొత్తినగోళ్ళు వొళ్ళనే వుండగ । హత్తిన కౌగిలి అనువౌనా ॥

చ॥ నగవులలోపలి నలుసులు దియ్యక । పగటులు సేయగ పనిగలదా ।
తగిలిన దండలు తతిమెడ నుండగ । వెగటుగ బెనగగ వేడుకలౌనా ॥

చ॥ వలపుల లోపలి వాసులు దోయక । బలుములు చూపగ బనిగలదా ।
యెలమిని శ్రీవేంకటేశ కూడితివి । కలసిన రతులకు గడమలు నౌనా ॥